# కార్మిక హక్కుల సాధనే మన ప్రథమ కర్తవ్యం

**-కార్మికుల సంక్షేమం కోసమే యూనియన్ నిరంతరం శ్రమిస్తుంది**

**-డివిజన్ అధ్యక్షుడు కె.భోజన,కార్యదర్శి పసుపులేటి మధు**

**-తొర్రూర్ డివిజన్‌లో ఘనంగా 73వ ఆవిర్భావ వేడుకలు**





తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్ 26: కార్మికుల సంక్షేమం, హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం (ఐఎన్టియూసి-327) అడుగులు ఎప్పుడూ కార్మిక లోకానికి భరోసాగానే ఉంటాయని యూనియన్ డివిజన్ నాయకులు స్పష్టం చేశారు.తొర్రూర్ డివిజన్ పరిధిలో ఘనంగా నిర్వహించిన ఐఎన్టియూసి-327 73వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా డివిజన్ కార్యదర్శి పసుపులేటి మధు, అధ్యక్షులు కేశబోయిన భోజన మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నాటి మహానాయకులు నీలం సంజీవరెడ్డి ఎంతో కష్టపడి, కార్మికులను ఒకేతాటిపైకి తెచ్చి ఈ యూనియన్‌కు బీజం వేశారని గుర్తుచేశారు. ఆనాడు నాటి నాయకులు చూపిన బాటలోనే నడుస్తూ, విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి తాము నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడంలో యూనియన్ ఎప్పుడూ ముందుంటుందని, కార్మికుల ప్రయోజనాలే తమకు సర్వస్వమని ఉద్ఘాటించారు. కార్మికులంతా ఐక్యమత్యంతో ఉంటూ యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.సెక్షన్ ఆఫీసుల వద్ద జెండా ఆవిష్కరణల అనంతరం.. తొర్రూర్ యూనియన్ కార్యాలయంలో డివిజన్ కార్యదర్శి పసుపులేటి మధు జెండా ఆవిష్కరించారు. ఆ తర్వాత కార్మికుల బైక్ ర్యాలీతో డివిజన్ ఆఫీసుకు చేరుకుని, అక్కడ డివిజన్ అధ్యక్షులు కేశబోయిన భోజన జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.సర్కిల్ వర్క్ ప్రెసిడెంట్ షేక్ పాషా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ కార్యక్రమంలో.. డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, కోశాధికారి రవికుమార్, నాయకులు గోవింద్, కోటిలింగంతో పాటు పెద్ద సంఖ్యలో కార్మిక సోదరసోదరిమనులు ఉత్సాహంగా పాల్గొన్నారు